

హిందువులు, ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

# సంక్షేమ పథకాలతో అన్నివర్గాలకు మేలు

- సీఎం కేసీఆర్‌తో సబ్బండవర్గాలకు సముచిత స్థానం
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 24: అన్నివర్గాలకు మేలు జరిగేలా కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వందశాతం అమలు చేస్తున్నదని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పేర్కొన్నారు. విజయదశమిని పురస్కరించుకుని మంథనిలోని రాజగృహలో హిందువులు, ముస్లిం, మైనార్టీ మతపెద్దలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ, తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో కేసీఆర్ గొప్ప గొప్ప ఆలోచనలతో అన్నివర్గాలకు మేలు చేసే సంక్షేమ పథకాలను తెచ్చారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికో.. మతానికో.. కులానికో పరిమితం కాకుండా అందరికీ సముచితం స్థానం కల్పించిందన్నారు. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తూ, ఆడబిడ్డలకు కానుకగా చీరెలు అందిస్తున్నదన్నారు. గత ప్రభుత్వాలు కులాలు, మతాలను వాడుకొని వదిలేశాయని, కేసీఆర్ మాత్రమే అందరికీ అండగా నిలిచారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి భారీ మెజార్టీ అందించాలని కోరారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులతో కలిసి దసరా పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ కులాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటేసేలా వాతావరణం

- ఎన్నికల నిర్వహణపై సమీక్షలో సీపీ రెమో రాజేశ్వరి
- హాజరైన సీఏపీఎఫ్, కమిషనరేట్ పోలీస్ అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న రామగుండం సీపీ రెమో రాజేశ్వరి

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 24: ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పిస్తున్నామని రామగుండం సీపీ రెమో రాజేశ్వరి స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్, పోలీస్ కమిషనరేట్ అధికారులతో మంగళవారం బ్రీఫింగ్ సెషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించి అన్ని విధుల్లో కేంద్ర బలగాలు, కమిషనరేట్ పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్‌రోజు, తర్వాత అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నియంత్రించాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు గానూ ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహించి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. పోలింగ్ రోజు ఎల్‌డబ్ల్యూ పోలింగ్ స్టేషన్లు, సమస్యాత్మక కేంద్రాల్లో భారీ బందోబస్తు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్‌డబ్ల్యూ ఏరియాలో ఏరియా డామినేషన్, కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్, విధుల గురించి వివరించారు. కేంద్ర బలగాలతో కలిసి పనిచేయాలని ఏసీపీలను ఆదేశించారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు చేతన, సుధీర్‌కేకన్, ఏఆర్ అడిషనల్ కమాండెంట్ దినేశ్‌కుమార్, డిప్యూటీకమాండెంట్ మాంజిమ కురియాకోసే, అసిస్టెంట్ కమాడెంట్ మంజుల, సంఘమితిరై, దీపిక, ఏసీపీలు మహేశ్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మోహన్, మల్లారెడ్డి, నర్సింహులు, వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసీపీలు మల్లికార్జున్, సుందర్‌రావు, సీఐలు, ఉన్నారు.



## నేత్రపర్వంగా దుర్గామాత శోభాయాత్ర

*పెద్దపల్లి పట్టణంలో మంగళవారం రాత్రి దుర్గామాత శోభాయాత్రను నేత్రపర్వంగా నిర్వహించారు. డీజేలు సౌండ్స్, మహిళల కోలాటాలతో మధ్య అమ్మవారి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.*

*- పెద్దపల్లి, అక్టోబర్ 24*

# హ్యాట్రిక్ విజయం మనదే

- అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెగడపల్లిలో ఎన్నికల ప్రచారం.. కుల సంఘాలతో సమావేశం
- బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల నేతలకు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం



కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్

పెగడపల్లి, అక్టోబర్ 24: 'వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి. కాంగ్రెస్, బీజేపీ పనైపోయింది. వాటితో మాకు పోటీయే కాదు' అని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం పెగడపల్లి మండల కేంద్రంలో మంత్రి కొప్పుల ప్రచారం చేశారు. స్థానిక బస్టాండు వద్ద వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అలాగే పలు కుల సంఘాల నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నదని మంత్రి చెప్పారు. ప్రతి పక్షాల ఝూటా మాటలతో ఆగంకాకుండా ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కే మద్దతు పలుకాలని కోరారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో అద్భుతమని, దేశంలో ఎక్కడా ఇలాంటి పాలన లేదని స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి మరొక సారి ధర్మపురి ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నందగిరి, శాలపల్లిలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు పార్టీలో చేరగా, మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయాచోట్ల కార్యక్రమాలోల పార్టీ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, ఎంపీపీ గోళి శోభ-సురేందర్‌డ్డి, వైస్‌ఎంపీపీ గంగాధర్ పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్



- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, అక్టోబర్ 24: రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కొనియాడారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని. కార్యక్రమంలో నేతలు అభిషేక్‌రావు, శంకర్‌గౌడ్, రామ్మూర్తి, కళావతి, రమ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌కు పూలమొక్క అందిస్తున్న నవీన్

# ప్రగతిభవన్‌కు చేరిన పాదయాత్ర

- యువకుడు నవీన్ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కేటీఆర్

వీర్నపల్లి, అక్టోబర్24: బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావాలని వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన అజ్మీరా నవీన్ చేపట్టిన పాదయాత్ర మంగళవా రం ప్రగతి భవన్‌కు చేరుకున్నది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను నవీన్ కలిసి పుష్పగుచ్ఛం అందించాడు. నవీన్‌కు కృతజ్ఞత లు తెలిపిన అమాత్యుడు, తన కో సం సాహసాలు చేయవద్దని సూ చించారు. పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో మూడోసారి సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని నవీన్‌కు తెలిపారు.

### కనులపండువగా

# సాయిబాబా పుణ్యతిథి



ఆశీర్వాదం తీసుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల/ జగిత్యాలటౌన్, అక్టోబర్ 24: షిర్డీ సాయిబాబా 105వ పుణ్యతిథి వేడుకలు వైభవంగా జరిగాయి. కోరుట్ల సాయిబాబా ఆలయంలో అంబరాన్నంటాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు, బాబా దర్శనం కోసం బారులు తీరగా, భక్తుల 'సాయి' నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సరోజన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఇక్కడ జగిత్యాలలోని కృష్ణానగర్ సాయిబాబా. శ్రీగుట్ట రాజరాజేశ్వరస్వామి ఆలయాల్లో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్ పూజలు చేశారు. సాయిబాబా విగ్రహాలకు పాలాభిషేకం చేశారు.